

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు



భూబకాసురులు
వైసీపీ నేతలు: పంచుమర్తి
6

# రాజధాని పనులకు రూ.8,821 కోట్లు

- అమరావతి పనులకు సీఆర్‌డీఏ ఆమోదం
- చంద్రబాబు అధ్యక్షతన 42వ సీఆర్‌డీఏ భేటీ
- నెలాఖరుకు టెండర్లు పిలిచి ఖరారు చేస్తాం
- మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి

2

రాజధాని అమరావతిలో చేపట్టాల్సిన ముఖ్యమైన పనులు చేపట్టేందుకు సీఆర్‌డీఏ ఆమోదం తెలిపింది. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సీఆర్‌డీఏ 42వ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. సమావేశం వివరాలను మున్సిపల్ మంత్రి నారాయణ మీడియాకు వెల్లడిస్తూ... రూ.8,821 కోట్లతో రాజధానిలో పనులు చేపట్టేందుకు అథారిటీ ఆమోదించిందని తెలిపారు. ట్రంక్ రోడ్లు, ఎల్‌పీఎస్ లేఅవుట్ రోడ్లు, మంత్రులు, జడ్జిల బంగ్లాల నిర్మాణం తదితర 20 సివిల్ పనులు చేపట్టేందుకు వీలుగా అనుమతి లభించినట్లు నారాయణ తెలిపారు. ప్రధాన ట్రంక్ రోడ్లకు రూ.4,521 కోట్లు, ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌లో ఇచ్చిన భూముల్లో రోడ్లకు రూ.3807 కోట్లు, జడ్జిలు, మంత్రుల బంగ్లాలకు రూ.492 కోట్లతో పనులు చేపట్టేందుకు అనుమతులు మంజూరైనట్లు చెప్పారు.






## వచ్చేదంతా.. వాట్సాప్ గవర్నెన్స్

- పాలనలో విస్తృతంగా సాంకేతికత వినియోగం
- విభాగాలవారీగా రియల్‌టైమ్ డ్యాష్ బోర్డులు
- ఆర్టీజీఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగింత
- మరో వెయ్యి సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు
- జనవరి 1న జనన మరణాల నమోదుకు పోర్టల్
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు వెల్లడి

3



4

## ప్రతి సెగ్మెంటుకూ ఓ మోడల్ కాలనీ

కాలనీల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత

గృహ నిర్మాణ శాఖ సమీక్షలో మంత్రి పార్థసారథి



5

## త్వరలో క్రిస్మస్ పండుగ కానుక

ఆగిన ఎస్సీ సంక్షేమ పథకాలు ప్రారంభిస్తాం

సాంఘిక సంక్షేమ మంత్రి డోలా వెల్లడి

## 42 రోజుల్లో 80.37 లక్షల బుకింగ్స్

- 62.30 లక్షల గ్యాస్ సిలిండర్ల డెలివరీ
- లబ్ధిదారుల ఖాతాల్లో రూ.463.81 కోట్లు జమ
- దీపం 2 పథకంతో ప్రతి ఇంటా కాంతులు

8





## వైసీపీ నేతల భూకబ్జాలతోనే సమస్యలు

4

ప్రజావినతుల కార్యక్రమంలో అర్జీదారుల గోల ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాం: మంత్రి అనగాని

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన

70 లక్షలు దాటిన నూతన చేరికలు



టీడీపీ కార్యకర్తలారా..రండి
ప్రతి ఇంటింటికీ తెలుగుదేశాన్ని తీసుకువెళదాం

తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల సంఖ్య పరుగులు తీస్తోంది. డిసెంబర్ 2కి 60 లక్షల సభ్యత్వాలు నమోదైతే.. కేవలం 8 రోజుల్లో 10 లక్షల సభ్యత్వాలతో 70 లక్షలకు చేరడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లువెత్తుతోంది.

## 13న విజన్ డాక్యుమెంట్

- స్వర్ణాంధ్ర -2047ను ఆవిష్కరించనున్న సీఎం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్



2

చైతన్యరథం

# రాజధాని పనులకు రూ.8821కోట్లు

- అమరావతి పనులకు సీఆర్డీఏ ఆమోదం
- చంద్రబాబు అధ్యక్షతన 42వ సీఆర్డీఏ భేటీ
- నెలాఖరుకు టెండర్లు ఖరారు చేస్తాం
- మున్సిపల్ మంత్రి నారాయణ



అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతిలో చేపట్టాల్సిన పనులకు ఆమోదముద్ర వేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 42వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వెల్లడించారు. రూ.8,821 .44 కోట్లతో రాజధానిలో పనులు చేపట్టేందుకు అథారిటీ ఆమోదం లభించిందని తెలిపారు. ట్రంక్ రోడ్లు, ఎల్‌పీఎస్ లేఅవుట్ రోడ్లు, మంత్రులు, జడ్జిల బంగ్లాల నిర్మాణం తదితర 20 సివిల్ పనులు చేపట్టేందుకు వీలుగా అనుమతి లభించినట్లు తెలిపారు.

ప్రధాన ట్రంక్ రోడ్లకు రూ.4,521 కోట్లు, ల్యాండ్ పూలింగ్ స్కీమ్‌లో ఇచ్చిన భూముల్లో రోడ్లకు రూ.3807 కోట్లు, జడ్జిలు, మంత్రుల బంగ్లాలకు రూ.492 కోట్లతో పనులు చేపట్టేందుకు అనుమతులు మంజూరైనట్లు చెప్పారు. 2014-19తో పోలిస్తే రహదారుల నిర్మాణానికి 25 నుంచి 28 శాతం మేర ధరలు పెరిగాయని మంత్రి వెల్లడించారు. భవనాల నిర్మాణం కోసం 35.55 శాతం నుంచి 55 శాతం మేర అంచనా వ్యయం పెరిగిందని వివరించారు. అదనంగా జీఎస్టీ కూడా 6 శాతం మేర పెరిగిందని తెలిపారు. 2014-19 మధ్య రూ.41 వేల కోట్ల పనులకు టెండర్లు పిలిచి రూ.5 వేల కోట్ల మేర పనులు పూర్తి చేశామని చెప్పారు. అప్పుడే పనులు పూర్తి చేసి ఉంటే చాలా ఖర్చు తగ్గేదని చెప్పిన ఆయన ఆలస్యం అవ్వడం వల్ల అంచనా వ్యయం పెరిగిందని చెప్పుకొచ్చారు. అప్పుడే అమరావతిని కొనసాగించి ఉంటే 45 శాతం ధర పెరిగి ఉండేది కాదని చెప్పారు.

గత అథారిటీ సమావేశంలో రూ.11,471 కోట్ల పనులకు ఆమోదం లభించగా రెండు సమావేశాల్లో కలిపి మొత్తం రూ.20,292.46 కోట్లతో పనులకు అనుమతి ఇచ్చినట్లు వివరించారు. వేలపాడు, రాయపూడి, అనంతరవరం, దొండపాడు వంటి గ్రామాల్లో 236 కిలోమీటర్లు రోడ్లు, లేఅవుట్‌లకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. అలాగే ట్రంక్ రోడ్లు 360 కిలోమీటర్లు ఉండగా అందులో 97.5 కిలోమీటర్లకు అనుమతి ఇచ్చినట్లు వివరించారు. ఈ నెల 15 నాటికి టెండర్లు పిలిచి అన్నింటిని ఈ నెలాఖరుకు ఖరారు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో సింగపూర్ వాళ్లపై కేసులు పెట్టారు. ఇప్పుడు వారిని తిరిగి తీసుకురావాలంటే సీఎం చంద్రబాబుతో చర్చించి ముందుకు వెళతామని చెప్పారు.

# 13న విజన్ డాక్యుమెంట్



- స్వర్ణాంధ్ర -2047ను ఆవిష్కరించనున్న సీఎం
- విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం వేదిక
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

అమరావతి (చైతన్య రథం): వికసిత్ భారత్ 2047లో భాగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఆంధ్రను తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించిన స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్‌ను 13న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించనున్నారు. అందుకు సంబంధించి పటిష్ట ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి జూమ్ సమావేశం ద్వారా రాష్ట్రస్థాయి అధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లు స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణకు చేస్తున్న ఏర్పాట్లను ప్రణాళికా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్‌తో కలసి ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13న శుక్రవారం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో స్వర్ణాంధ్ర -2047 విజన్ డాక్యుమెంట్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆవిష్కరించనున్నారన్నారు. 13న ఉదయం 9.00 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నాం 1.40 గంటల సమయానికి ముగుస్తుందన్నారు. మధ్యాహ్నాం 12.00 గంటల సమయంలో ముఖ్యమంత్రి ఈ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తారన్నారు. కార్యక్రమంలో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు, డ్రోన్ షో, ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయన్నారు.

ఈ నేపథ్యంలో కార్యక్రమం విజయవంతానికి రాష్ట్రస్థాయి అధికారులతోపాటు జిల్లా కలెక్టర్లకు అప్పగించిన పనులను చక్కగా నిర్వహించాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే ఎస్‌వోపీని, చెక్‌లిస్టును రూపొందించి అందరికీ అందించడం జరిగిందన్నారు. వాటికి అనుగుణంగా శాఖలవారీగా అప్పగించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు.

పలురంగాలకు చెందిన ప్రముఖులతోపాటు దాదాపు 30 వేలమంది వరకూ ప్రజలు కార్యక్రమానికి హాజరు అవుతారన్నారని సిఎస్ పేర్కొన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతోపాటు విద్యార్థులు, రైతులు, పారిశ్రామికవేత్తలు, చాంబర్ ఆఫ్ కామర్స్, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు మరియు ఇతర ప్రముఖ వర్గాల నుండి పలువురు కార్యక్రమానికి హాజరువుతున్నారన్నారు. అయితే ఆయా వర్గాలను ప్రతి జిల్లానుండి 13 ఉదయానికి విజయవాడ తీసుకు రావాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లు వహించాలన్నారు. వారి రాకపోకలకు తగిన రవాణా సౌకర్యాలతో పాటు తగిన వసతి, భోజన సౌకర్యాల ఏర్పాటును ఇప్పటికే అప్పగించిన రాష్ట్రస్థాయి అధికారులు చూసుకోవాలన్నారు. ఇంత పెద్దమొత్తంలో జిల్లాల నుండి ప్రజలు, అధికారులు, ప్రత్యేక బృందాలు విజయవాడకు తరలి వస్తున్న నేపథ్యంలో ఎటువంటి శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్య లేకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికాపరులను ఆదేశించారు. జూమ్ సమావేశంలో ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్, ముఖ్య మంత్రి కార్యాలయం కార్యదర్శి ప్రద్యుమ్న మాట్లాడుతూ అధికారులకు అప్పగించిన పనులను వివరిస్తూ వాటిని పటిష్టంగా నిర్వహించాలని, సకాలంలో ఏర్పాట్లు అన్నింటినీ పూర్తిచేయాలని కోరారు. సమావేశంలో వర్చువల్‌గా డీజీపీ ద్వారకా తిరుమల రావు, రెవెన్యూ, జలవనరులు, వైద్య ఆరోగ్య శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఆర్పీ సిసోడియా, జి.సాయిప్రసాద్, యం.టి.కృష్ణబాబు, సీఆర్డీఏ కమిషనర్ కె భాస్కర్, వినయ్‌చంద్, ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పనులను ఆమోదం

### ఏపీ సర్కారు ఉత్తర్వులు



అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతిలో చేపట్టాల్సిన పనులకు ఆమోదం తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఆర్డీఏ ఆమోదించిన 20 సివిల్ పనులకు ఆమోదముద్ర వేస్తూ మంగళవారం ఉత్తర్వులిచ్చింది. రాజధాని పరిధిలో చేపట్టనున్న 20 సివిల్ పనులకు రూ.11,467కోట్ల మేర వ్యయం అవుతుందని ప్రభుత్వం పేర్కొంది. ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులు చేపట్టేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాల నిర్మాణం పూర్తికి నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. న్యాయమూర్తులు, మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసం నిధుల మంజూరుకు ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ, రాజధాని పరిధిలో మౌలిక సదుపాయా ల నిర్మాణానికి ఈ నిధుల్ని వెచ్చించాలని నిర్ణయించింది.

### హ్యాపీనెస్టుకు రూ.984 కోట్లు

అమరావతిలో కొండవీటివాగు, పాలవాగు వెడెల్పు చేయటంతోపాటు శాఖమూరు, నీరుకొండ వద్ద రిజర్వాయర్ నిర్మాణం కోసం సీఆర్డీఏ రూ.1585 కోట్లు వెచ్చించనుంది. హ్యాపీనెస్ట్ ప్రాజెక్టులో భాగంగా 12 టవర్లుతో 1200 అపార్ట్మెంట్ల నిర్మాణం కోసం రూ.984 కోట్లు కేటాయించింది. రాజధాని పరిధిలో వరద నీటి కాలువలు, డ్రెయిన్లు, నీటి సరఫరా నెట్వర్క్ సీవరేజీ, యుటిలిటీ డక్టులు, పాదచారుల బాట, సైకిల్ ట్రాక్ ఏర్పాటుకు నిధులు వెచ్చించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.

## ఫారిన్ టూరిస్టులను ఆకర్షించేలా..

అమరావతి (చైతన్య రథం): వచ్చే ఐదేళ్ల (2024-29)పాటు ఆంధ్రప్రదేశ్ టూరిజం పాలసీని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. వచ్చే ఐదేళ్లకు పర్యాటక పాలసీ అమల్లో ఉండేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఉపాధి కల్పన తదితర అంశాలే లక్ష్యంగా నూతన విధానం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు సంబంధించి మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా కొత్త విధానం ఉంటుందని పేర్కొంది.

ఎకో టూరిజం, క్రూయిజ్ టూరిజం, బీచ్ సర్క్యూట్లు, బ్యాక్ వాటర్ టూరిజాన్ని ప్రోత్సహించేలా ఈ నూతన విధానం ఉండనుందని ప్రభుత్వం పేర్కొంది. ఈ రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించేలా టూరిజం పాలసీ ఉంటుందని చెప్పింది. పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పించడం, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయడం, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ పాలసీని రూపొందించింది.

చైతన్యరథం

# వైసీపీ నేతల భూకబ్జాలతోనే సమస్యలు

- సదస్సుల్లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తున్నాం
- రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్
- ప్రజావినతుల కార్యక్రమంలో అర్జీల స్వీకరణ



మంగళగిరి(చైతన్యరథం): గత ప్రభుత్వ పాపాల కారణంగా ఎప్పుడూ లేనంతగా రాష్ట్రంలో భూ సమస్యలు పుట్టకొచ్చాయని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొ న్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రజావినతుల కార్యక్రమం లో అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. భూ ఆక్రమణలు, ఆన్‌లైన్ మోసాలు, తప్పుడు డాక్యుమెంట్‌లతో భూ మార్పిడులు, భూ సమస్యలపై అర్జీదారులు పోటెత్తారు. భూ సమస్యలను పట్టించుకోకుండా భూ భకాసురులకు కొమ్ముకాస్తున్న అధికారులపై ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా అర్జీలు స్వీకరించిన అనగాని సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, ఏఎంయుడీఏ చైర్మన్ స్వామినాయుడు అర్జీల స్వీకరణలో పాల్గొన్నారు. అనగాని మాట్లాడుతూ గత ఆరు నెలల కాలంలో వచ్చిన 67 వేల రెవెన్యూ ఫిర్యాదులు, రీ సర్వేపై వచ్చిన 2.67 లక్షలకు పైగా ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తు న్నామని..ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా చూస్తామని చెప్పా రు. రెవెన్యూ సదస్సుల్లో అక్కడికక్కడే పరిష్కరించగలిగిన సమస్యలను వెంటనే పరిష్కరిం చేందుకు అధికారులు చొరవ చూపాలని సూచించారు. పరిష్కరించలేని వాటిని ఎందుకు పరిష్కరించలేకపోతున్నామో కూడా ప్రజలకు తెలియజేయాలని స్పష్టం చేశారు.

### ఫోర్జరీ సంతకాలతో రూ.6 కోట్లు కొట్టేశారు

- అల్లూరి జిల్లా దేవిపట్నం మండలం చినరమణయ్యపేట, దండంగి, కోయిల వీరవరం గ్రామాల్లో వైసీపీ నేతలు ఫోర్జరీ సంతకాలతో నకిలీ పట్టాలు సృష్టించి పునరా వాస ప్యాకేజీని గిరిజనులకు చెందకుండా రూ.6 కోట్లకు పైగా కొట్టేశారని.. దీనిపై విచారిస్తే భారీ దోపిడీ బయటకు వస్తుందని చినరమణయ్యపేట గ్రామానికి చెందిన మట్టా మెహర్‌బాబా గౌడ్ ఫిర్యాదు చేశారు.
- కృష్ణా జిల్లా గన్నవరంలోని తన స్థలానికి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి తన స్థలాన్ని కబ్జాచేసేందుకు కుట్ర చేస్తున్న మూల్పూరి విజయ తులసీరాణి, చల్లపల్లి జయ శ్రీ, సూరపనేని అనీల్‌కుమార్, సముద్రాల వెంకట శివరామకృష్ణలపై చర్యలు తీసుకుని తన భూమిని తనకు దక్కేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.
- చిలకలూరిపేట మండలం గోవిందాపురంలో తమ భూమిని ఆక్రమించుకున్న వారికి అధికారులు కొమ్ముకాస్తున్నారు..వారిపై చర్యలు తీసుకుని విచారించి తమ భూమి తమకు దక్కేలా చూడాలని బాపట్ల జిల్లా యుద్దనపూడి మండలం అనంతవరం గ్రామా నికి చెందిన నవరపు ఆరోగ్యం ఫిర్యాదు చేశారు.
- వైద్య ఆరోగ్య శాఖలో 2002లో డీఎస్సీ ద్వారా నియమించబడి గత 22 సం వ త్సరాలుగా కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న తమను (ఎంపీహెచ్‌ఏ) తొలగించేందుకు ఉత్తర్వులు ఇచ్చారని.. దాంతో తమ కుటుంబాలు రోడ్డున పడతాయని.. దయ చేసి తమకు ఉద్యోగ భరోసా కల్పించి ఉద్యోగాల్లో కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు.
- కృష్ణా జిల్లా ఘంటసాల మండలం పాప వినాశనం గ్రామానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేస్తూ.. ఎస్సీ ఎస్టీలమైన తమకు ప్రభుత్వం గతంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పట్టాలు కూడా ఇచ్చారని.. కాని స్థలాలు చూపించడంలేదని.. స్థలాలు చూపించాలని వారు విజ్ఞప్తి చేశారు.
- అధికారులకు ఎన్ని అర్జీలు పెట్టుకున్నా తమ సమస్యను పట్టించుకోవడం లేదని.. తన ఇంటిని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవడం లేదని.. ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణానికి చెందిన రామయ్య అనే వ్యక్తి నేడు గ్రీవెన్స్‌లో నేతలకు ఫిర్యాదు చేశాడు
- తాము గత 40 ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూమిని ఆక్రమించుకుని దేవర బండ గ్రామానికి చెందిన సుభాన్ అనే వక్తి క్రసర్ ఫ్యాక్టరీని పెట్టాడని.. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా దేవనకొండ మండలం మాచాపురం గ్రామానికి చెందిన ఉప్పరి దానమ్మ విజ్ఞప్తి చేశారు.







# ప్రతి సెగ్మెంటుకో మోడల్ కాలనీ

**కాలనీల్లో మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత ◆ గృహ నిర్మాణ శాఖ సమీక్షలో మంత్రి పార్థసారథి**

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి ఒక మోడల్ కాలనీని అభివృద్ధి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో జరుగుతున్న నిర్మాణాలపై మంగళవారం సచివాలయంలో మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్న కాలనీలలో శాశ్వత మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రహదారులు, మంచినీరు, విద్యుత్, డ్రైనేజీ తదితర సదుపాయాలను యుద్ధప్రాతిపదికపై ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మోడల్ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమయ్యే నిధులపై నివేదికలు అందచేస్తే.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం ప్రతి లబ్ధిదారునికి తక్కువ వడ్డీకి ఇస్తున్న 35 వేల రూపాయలు రుణాన్ని లక్షకు పెంచేలా ప్రణాళిక తయారు చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుకులకు ఇళ్ల నిర్మాణాలలో ఇసుక, ఇతర సామాగ్రికి ఏవిధమైన ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన ఇళ్లను త్వరగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని, సకాలంలో గృహనిర్మాణాలు పూర్తికాకపోతే భవిష్యత్‌లో ఇల్లు మంజూరు కాని పరిస్థితి ఉన్నందున లబ్ధిదారులకు అధికారులు అవగాహన కల్పించాలని పార్థసారథి సూచించారు. పిఎంవై-2 పథకం కింద ఇళ్లు నిర్మాణానికి కేంద్రంతో ఒప్పందం పూర్తైనందున లబ్ధిదారులను ఎంపిక చేయుటానికి చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. అధికారులు నిత్యం కాలనీల్లో పర్యటిస్తూ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయుధానికి చర్యలు చేపట్టాలని మంత్రి పార్థసారథి ఆదేశించారు.



### నాణ్యతకు అధిక ప్రాధ్యాన్యత ఇవ్వాలి

గృహ నిర్మాణాలలో నాణ్యతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్మాణాల్లో ఉపయోగించే ఇసుక, సిమెంట్, స్టీల్ తదితర సరుకులలో నాణ్యత ఉండాలని, లాబ్‌లలో పరీక్షలు నిర్వహించాలని మంత్రి సూచించారు. పెద్ద కాలనీలలో డ్రోన్లద్వారా నాణ్యతను పరిశీలించాలని మంత్రి సూచించారు. లబ్ధిదారులకు నిర్మాణ సామాగ్రి అందుబాటులో ఉంచాలని, నిర్మాణ సామగ్రి దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయన అన్నారు. అదేవిధంగా లబ్ధిదారులకు సకాలంలో నిధులను విడుదల చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజబాబు రాష్ట్రంలో నిర్మాణాల పురోగతిని మంత్రికి వివరించారు. సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ చీఫ్ ఇంజనీర్ జీవి ప్రసాద్, ఇంజనీర్లు నాగభూషణం, జయరామాచారి తదితరులు పాల్గొన్నారు.

# భూబకాసురులు వైసీపీ నేతలు

- ల్యాండ్ మాఫియాకు నాయకుడు జగన్‌రెడ్డి
- రెవెన్యూ సదస్సుల్లో వారి కబ్జాలపై వేల ఫిర్యాదులు
- పేదలను భయపెట్టి భూములు లాక్కున్నారు
- విజయసాయి అవాకులు పేలితే సహించేది లేదు
- ఆయన ఎక్కడుండేది త్వరలో ప్రజలే తేలుస్తారు
- శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ

మంగళగిరి(చైతన్యరథం): రెవెన్యూ సదస్సుల్లో వైసీపీ నేతల అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని, భూబకాసురులు వైసీపీ నేతలని శాసన మండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక చంద్రబాబు ప్రజల కష్టాలపై దృష్టిసారించారని పేర్కొన్నారు. వివిధ సమస్యలపై దాదాపు 1.74లక్షల అర్జీలు వచ్చాయి..అందులో దాదాపు 68వేల అర్జీలు భూ అక్రమాలకు సంబంధించినవే..తమభూములను వైసీపీ నేతలు కబ్జా చేశారని అనేకమంది అర్జీల్లో పేర్కొంటున్నారు. 2019లో గద్దె నెక్కగానే వైసీపీ నాయకులు చేసిన భూ దోపిడీలకు అంతేలేకుండా పోయింది.. పేదలను భయపెట్టి దౌర్జన్యంగా భూములను లాక్కున్నారన్నారు. అసైన్డ్ భూములు, ఇనాం, ఫ్రీ హోల్డ్, దేవాదాయ,అటవీ శాఖకు సంబంధించిన ఏభూములనూ విడిచిపెట్టలేదని మండిపడ్డారు. వైసీపీ హయాంలో గ్రామ గ్రామానికి ల్యాండ్ మాఫియా పాకింది.. ఈ ల్యాండ్ మాఫియాకు నాయకుడు జగన్‌రెడ్డి అయితే.. సమన్వయకర్తలు ఉత్తరాంధ్రకు సంబంధించిన ఎస్.వి.సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి, రాయల సీమకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్‌రెడ్డి. అమరావతి, కోస్తా జిల్లాల్లో సజ్జల రామకృష్ణారెడ్డి. వీరందరూ వీళ్ల అధీనంలో ఉన్న గ్రామాల్లో ల్యాండ్ మాఫియాకు తెగబడ్డారు. వీళ్లతోపాటు ఆనాడు పదవుల్లో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు దోపిడీలకు సహాయ సహకారాలు అందిస్తూ భూ దోపిడీలకు పాల్పడ్డారని తెలిపారు.



### కబ్జాల్లో ఆరితేరారు

కాకినాడ పోర్టు దగ్గరలో ఉన్న 4 వేల ఎకరాలను రూ.12 కోట్లకు రాయించుకున్నారు. అలాగే పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి రాజాలపల్లిలో దాదాపు వెయ్యి ఎకరాల జమీందారు భూములను కూడా కాజేశారు. భూ అక్రమాలకు సంబంధించిన ఫైల్స్ ఎక్కడ బయట పడతాయోనని మదనపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తగులబెట్టారు. అంతేకాదు పిన్నెల్లి బ్రదర్స్ రూ.1000 కోట్లకు పైగా విలువైన భూములు కబ్జా చేశారు. ఇంతవరకు వాటికి సంబంధించిన విషయంపై ప్రస్తావన కూడా లేదు. అనంతపురంలో కేతిరెడ్డి బ్రదర్స్, తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి బ్రదర్స్ వేల ఎకరాలు కబ్జా చేశారు. అంతేకాక వాటితో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన హీన చరిత్ర వారిదే.. మంత్రులైన సవిత, రోజా, ఉషశ్రీ చరణ్ ల్యాండ్ కబ్జాలకు పాల్పడ్డారు. ఆనాడు 2014-19లో చంద్రబాబు సోలార్ ప్లాంట్ కు వందల ఎకరాల భూములను కేటాయిస్తే వాటిని కూడా కబ్జా చేసిన ఘనత వైసీపీ దొంగల ముఠాదే.. అంతేకాదు ఆన్‌లైన్‌లో రికార్డులు మాయం చేయడం..భూ యజమా నులను బెదిరించి రాయించుకోవడం.. ఏమైనా వివాదంలో భూములు ఉంటే వాటిలో మధ్యవర్తిత్వం వహించి లాక్కోవడం ఈ విధంగా ఎక్కడా వైసీపీ గుండాలు అక్రమాలకు పాల్పడ్డారు. రాష్ట్రమంతా కబ్జాల మయం చేసి నిలువునా ప్రజలను దోచుకోవడమే కాక నేడు నీతులు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏనాడూ బయటకురాని జగన్‌రెడ్డి ఇప్పుడు నీతి నిజాయితీ అంటూ అబద్ధాలతో చిలక పలుకులు పలుకుతూ ప్రెస్‌మీట్‌లు పెట్టడాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు.

ఒక్క విశాఖలో చూసుకుంటే బాక్సైట్‌లు, 22 ఏ భూములు, దసపల్లా భూములు,రుషికొండ భూములు, పంచకర్మ భూములు, క్రమబద్ధీకరణ పేరుతో భూములను కొట్టే యడం.. భోగాపురం ఎయిర్ పోర్టు దగ్గరలో ఉన్న భూములను కబ్జా చేయడం వంటివి కోకొల్లలుగా ఉన్నాయి. వైసీపీ హయాంలో విశాఖ మిగులుతుందా అని ప్రజలు భయపడే స్థాయికి తీసుకువచ్చారు. ఇవన్నీ డైవర్ట్ చేయడం కోసం కూటమి ప్రభుత్వంపై విజయ సాయిరెడ్డి వంటి వాళ్లు అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారు..అయినా మీలాంటి ఎక్కడ ఉండాలనేది త్వరలో ప్రజలు తేల్చనున్నారు. ఇలాంటి భూ దురాక్రమణలపై సీఎం చంద్రబాబు స్పందించి తగుచర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అందులో భాగం గానే రెవెన్యూ సదస్సులు మొదలైన మూడురోజుల్లో 1,102 గ్రామాల్లో జరిగిన సదస్సుల్లో 20వేల ఫిర్యాదులు అందాయి.. అంటే వైసీపీ హయాంలో ఏ విధంగా భూ అక్ర మాలు జరిగాయో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు మొద లయ్యాయి. వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. త్వరలో ఈ సమస్యలన్నింటిని కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందని స్పష్టం చేశారు.

# పేదల బియ్యంతో వైసీపీ మాఫియా వ్యాపారం

- ద్వారంపూడి కాకినాడకు ఎస్కోబార్‌లా మారారు
- ఆఫ్రికా దేశాలకు బియ్యం తరలించి దండుకున్నారు
- జగన్‌రెడ్డి ముఠా అక్రమాలను బట్టబయలు చేస్తాం
- టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్



మంగళగిరి(చైతన్యరథం): జగన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి ఎస్కోబార్ అయితే..కాకినాడకు ఎస్కోబార్ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి.. ఆయన అవినీతి కార్యక్రమాల గురించి చెప్ప దం మొదలుపెడితే రోజంతా చాలదని టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ మండిపడ్డారు. పేదల బియ్యం మాఫియాలో ద్వారంపూడి చంద్రశేఖర్ ది అందెవేసిన చెయ్యి.. తెలుగుదేశం ప్రభుత్వం అమరావతి నుంచి అనంతపురం వరకు ఆరు లైన్ల హైవే నిర్మాణం కోసం కృషి చేస్తుంటే..రాష్ట్రం నుంచి ఆఫ్రికాకు పేదల బియ్యా న్ని రవాణా చేయడానికి వైసీపీ నాయకులు ముందుండటం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. వైసీపీ పాలన ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి ఒక్క పెద్ద పరిశ్రమ కూడా రాలేదు.. పేదల బియ్యాన్ని సన్న బియ్యంగా మార్చే పరిశ్రమలు మాత్రం అనేకం వెలిశాయన్నారు. కాకినాడ మిల్లర్లలో పెద్ద దందా జరుగుతుందన్న ఆయన ఏడాదిన్నర క్రితం టీడీపీ నాయకులు ఆ పరిసరాలను పరిశీలించడానికి వెళితే వైసీపీ గూండాలు అడ్డుపడ్డ విష యాన్ని గుర్తుచేశారు. పేదల బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేసిన ఘనత వైసీపీ ప్రభు త్వానికే దక్కుతుందని వ్యాఖ్యానించారు.

### కేంద్ర బియ్యాన్ని మళ్లించారు

2023లో ప్రతి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం బియ్యాన్ని ఎలాట్ చేస్తే అందులోనూ అవినీతికి పాల్పడి 89 వేల మెట్రిక్ టన్నుల బియ్యం అక్రమ రవాణా చేశారని తెలిపారు. 2020-21లో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల పేదల బియ్యం అక్రమ రవాణా, ఆ తరువాత సంవత్సరం 5 లక్షల మెట్రిక్ టన్నుల పేదల బియ్యం బ్లాక్ మార్కెట్‌కు తరలించారని వివరించారు. రేషన్‌బియ్యం కోసం ప్రభుత్వం రూ.11 వేల కోట్లు ఖర్చు పెడు తుంది.. ప్రతి ఏడాది 2.14 లక్షల టన్నుల బియ్యం సరఫరా అవుతోంది. .వైసీపీ నాయ కులు ప్రతి ఏడాది వాటిని బ్లాక్ మార్కెట్‌కు ఆఫ్రికాకు పంపుతూ వచ్చారు ..వందల కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పేదలకు బియ్యాన్ని వారికి అందించి మన్ననలు పొందింది. ఇటీవల పేదల బియ్యాన్ని ఎగుమతి చేస్తుండగా 14 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పట్టుకున్నారు. గతంలో సరళా ఫుడ్స్, వివిఎస్ రాజు వీరందరి వద్ద 2,500 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశారు. గోదాముల్లో 2,800 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశారు. ఇలాంటి వ్యవహారాల్లో ఆరితేరిన వైసీపీ ప్రభు త్వాన్ని గుర్తించి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వీటిని కట్టడి చేయాలనే ఉద్దేశంతో కాకినాడ పోర్టు వద్ద బియ్యం లోపలికి వెళ్లకుండా ఆపే కార్యక్రమం చేస్తుంటే దీన్ని వైజాగ్ పోర్టు నుంచి ఎగుమతి చేయడానికి సంసిద్ధులయ్యారు. డిప్యూటీ సీఎం వైజాగ్ చుట్టుపక్కల తనిఖీలు నిర్వహించి బియ్యం పట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే. పేదలకు పంచే బియ్యాన్ని విదేశాలకు తరలిపోకుండా ఆపే ప్రయత్నం చేస్తోంది టీడీపీ ప్రభుత్వం. వైసీపీ ప్రభుత్వం చెడగొట్టిన వ్యవస్థలను గాడిలో పెట్టడానికి కూటమి ప్రభుత్వానికి ఆరు నెలలు పట్టింది. పేదల బియ్యాన్ని పంది కొక్కుల్లా మెక్కిన జగన్‌రెడ్డి ముఠా బాగోతాన్ని బట్టబయలు చేస్తామని స్పష్టం చేశారు.

## లింగ ఆధారిత హింసను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలి

**రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి విద్యాపురపు వసంత బాల**

అమరావతి (చైతన్య రథం): ప్రతి ఇంట్లోను మహిళలు లింగ ఆధారిత హింసను ఎదుర్కొంటున్నారని రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి వి వసంత బాల ఆవేదన వ్యక్తంచేశారు. విజయవాడ మారిస్ స్టెల్లా కళాశాల ఆడిటోరియంలో లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆదేశాలకు అనుగుణంగా న్యూఢిల్లీ జాతీయ మహిళా కమిషన్ సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మంగళవారం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ కార్యదర్శి వి వసంత బాల మాట్లాడుతూ పలు రకాలైన హింసలు మహిళలు ఎదుర్కొంటున్నారని అందులో గృహ హింస, లైంగిక హింస, పని ప్రదేశంలో లైంగిక హింస, వరకట్న హింస, కించపర్చే హింస, మహిళల పట్ల క్రూరత్వం, మాన భంగాలు, వరకట్న మరణాలు, మహిళల అక్రమ రవాణా తదితరమైన ఉన్నాయని వాటిని అరికట్టాలని అన్నారు. దీనిలో భాగంగా సోషల్ మీడియాలో పలు విధాలుగా మహిళల హింస జరుగుతోందన్నారు. సోషల్ మీడియాలో హింసను మహిళలు ఏవిధంగా ఎదుర్కోవాలో తెలిపే విధంగా, చట్టాలు, శిక్షలపై ఈ సదస్సులో అవగాహన కల్పించామన్నారు. లైంగిక హింసకు ఎవ్వరూ ఇబ్బంది పడకూడదని చట్టాలపై అవగాహన కల్పించామన్నారు. బాధితులకు మహిళా కమిషన్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు.

మహిళా కమిషన్ మెంబర్ బూసి వినీత మాట్లాడుతూ హింసలు, బాల్య వివాహాలు అరికట్టడానికి మహిళలు, విద్యార్థినులు చట్టాలను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా ద్వారా అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకొని సమస్యలను కొని తెచ్చుకోకూడదని విద్యార్థినులకు సూచించారు. మహిళా కమిషన్ మెంబర్ రుకియా బేగం మాట్లాడుతూ మహిళలు ఏ సమస్య ఎదురైనా ధైర్యంగా కుటుంబ సభ్యులతో పంచుకోవాలన్నారు. అవసరమైతే సైబర్ విభాగం ఇస్తున్న అత్యవసర నెంబర్ 1930ను ఉపయోగించుకోవాలన్నారు. బాల్య వివాహాలను ప్రభుత్వం నిషేధించిందని, వాటిని ఎవ్వరూ ప్రోత్సహించరాదని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు 112 ను ఉపయోగించుకోవాలన్నారు. ఆపదలో ఉన్న మహిళలకు ఆశ్రయం, వైద్య సదుపాయం, కౌన్సిలింగ్‌లు వన్ స్టాప్ సెంటర్ల ద్వారా జరుగుతున్నాయన్నారు.

మేరిస్ స్టెల్లా కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ జసింతా క్వాడ్రస్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొని అవగాహన పెంచుకోవాలన్నారు. హింసకు గురికాకుండా మానసిక ధైర్యాన్ని పెంచుకోవాలన్నారు. ఏవైనా అనుకోని సమస్యలు వచ్చినప్పుడు వాటిని ధైర్యంగా ఎదుర్కొని పరిష్కరించుకోవాలన్నారు. కృష్ణా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎస్ ఉష మాట్లాడుతూ మగవారితో సమానంగా హక్కులను అందిపుచ్చుకుని బాలికలు స్వయం శక్తిగా ఎదిగి తమను తాము నిరూపించుకోవాలన్నారు.

కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ పీడీ ఉమాదేవి, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, స్టేట్ మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ ప్రసాద్, సెర్ప్ ప్రతినిధి శ్రీమతి రాజేశ్వరి, వివిధ ఎన్జీవో ప్రతినిధులు సూయజ్, విద్యా కన్న, వివిధ మహిళా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం







# మూడు రాజ్యసభ సీట్లకు ముగ్గురే అభ్యర్థులు

- రిటర్నింగ్ అధికారి ఎదుట నామినేషన్ పత్రాల దాఖలు
- పాల్గొన్న మూడు పార్టీల మంత్రులు ఎమ్మెల్యేలు
- ఏకగ్రీవం దిశగా ఫలితాలు
- పెద్దల సభలో పెరగనున్న కూటమి బలం

అమరావతి, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ నుండి రాజ్యసభలో ఖాళీ అయిన మూడు స్థానాల భర్తీకి సంబంధించిన ప్రక్రియలో భాగంగా కూటమి అభ్యర్థులు రంగంలోకి దిగారు. టీడీపీ అభ్యర్థులుగా బీద మస్తాన్‌రావు, సానా సతీష్ బాబు, బీజేపీ పక్షాన ఆర్ కృష్ణయ్య నామినేషన్లు దాఖలు చేశారు. మంగళవారం అసెంబ్లీ భవనంలో రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్ వనితారాణి వద్ద మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. మూడు రాజ్యసభ స్థానాలకు ముగ్గురే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడంతో పరిశీలన, ఉప సంహరణల గడువు అనంతరం వారి ఎన్నిక ఏకగ్రీవం కానున్నది. దీనితో రాజ్యసభలో ఏపీ పక్షాన బల కార్యక్రమంలో అభ్యర్థుల తరఫున ఆయా పార్టీల ప్రతినిధులుగా రాష్ట్ర మంత్రులు నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, కె అచ్చెన్నాయుడు, పి నారాయణ, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## 17న రాష్ట్రపతి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

- సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశం



అమరావతి, (చైతన్యరథం): ఈ నెల 17వ తేదీన మంగళగిరి ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రానున్నారు. ఈ నేపథ్యంలో అందుకు సంబంధించి విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సీఎస్ ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ దేశ ప్రథమ పౌరురాలి రాష్ట్ర పర్యటన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం ఏ చిన్నపాటి పొరపాట్లకు కూడా ఆస్కారం లేని రీతిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందుకు సంబంధించి వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు.

తాత్కాలిక కార్యక్రమం ప్రకారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17వ తేదీన ఉదయం 11 గంటల 20 నిముషాలకు భారత వాయుసేన విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి బయలుదేరి రోడ్డు మార్గంలో మధ్యాహ్నం 12 గంటల 05 నిముషాలకు మంగళగిరి ఎయిమ్స్‌కు చేరుకుంటారు. అక్కడ జరిగే ఎయిమ్స్ ప్రథమ స్నాతకోత్సవంలో పాల్గొంటారు. అనంతరం గన్నవరం విమానాశ్రయ, నుండి తిరిగి ప్రయాణమవుతారని సీఎస్ తెలిపారు. భారత రాష్ట్రపతి పర్యటనలో రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఇతర ప్రముఖులు పాల్గొంటారని, అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయా శాఖల పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై శాఖల వారీగా ఆదేశాలు జారీ చేశారు. గన్నవరం విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలికే ఏర్పాట్లు సహా మంగళగిరి ఎయిమ్స్‌లో స్నాతకోత్సవం పూర్తయి వెళ్ళే వరకూ చేయాల్సిన ఏర్పాట్లన్నీ పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు వైద్య ఆరోగ్యశాఖ పరంగా చేపట్టనున్న ఏర్పాట్లను సీఎస్‌కు వివరించారు. ఈ సమావేశానికి వర్చువల్‌గా పాల్గొన్న డీజీపీ ద్వారకా తిరుమల రావు పోలీస్ బందోబస్తు ఇతర ఏర్పాట్ల గురుంచి వివరించారు. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల కలెక్టర్లు బాలాజీ, లక్ష్మీషా, నాగలక్ష్మి రాష్ట్రపతి పర్యటనకు చేసిన ఏర్పాట్లను సీఎస్‌కు వివరించారు. ప్రోటోకాల్ విభాగం అదనపు సంచాలకుడు మోహన్ తొలుత రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి వివిధ శాఖల పరంగా చేయాల్సిన ఏర్పాట్లను వివరించారు. ఈ సమావేశంలో మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్, గన్నవరం విమానాశ్రయం డైరెక్టర్ సహా వివిధ శాఖల అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## మైనారిటీల బడ్జెట్ నిధులను దారి మళ్లించొద్దు

- జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యుడు సయ్యద్ షాహెజాదీ




అమరావతి, (చైతన్యరథం): మైనారిటీల బడ్జెట్‌లో నిధులను మైనారిటీల సంక్షేమానికే వినియోగించాలని, ఇతర పథకాలకు మళ్లించ కూడదని జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ షాహెజాదీ అన్నారు. మైనారిటీల సంక్షేమం కోసం రాష్ట్రంలో ప్రధాన మంత్రి కొత్త 15 పాయింట్ల కార్యక్రమం అమలు తీరును సమీక్షించేందుకు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం కోసం ప్రధాన మంత్రి కొత్త 15 పాయింట్ల కార్యక్రమాన్ని కేంద్రం అమల్లోకి తెచ్చిందని, ఈ పథకాన్ని రాష్ట్రంలో కూడా పటిష్టంగా అమలు పర్చాలని లైన్ డిపార్టుమెంట్ అధికారులను ఆమె ఆదేశించారు. మైనారిటీల ఆర్థిక పరిస్థితులను మెరుగు పర్చేందుకు పెద్ద ఎత్తున ఎంఎస్ఎమ్ఈలను పెట్టుకునేలా వారిని ప్రోత్సహించాలన్నారు. మైనారిటీల్లో బాల కార్మికులు ఎక్కువగా ఉంటారని, అటు వంటి విధానాన్ని ప్రోత్సహించే వ్యక్తులు, సంస్థలపై పెద్ద ఎత్తున కేసులు పెట్టాలన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో మైనారిటీ యువతులు యుక్త వయస్సులోనే గర్భధారణ ఎక్కువ ఉంటోందనే విషయాన్ని ఆమె తెలుసుకుని, ఇటు వంటివి పునరావృతం కాకుండా వారిలో సరైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. అందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలను ఆషా, ఆరోగ్య కార్యకర్తలతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద చేపట్టిన పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, వసతి గృహాల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు.

అదే విధంగా ప్రధాన మంత్రి కొత్త 15 పాయింట్ల కార్యక్రమం అమల్లో భాగంగా మైనారిటీలకు విద్య అవకాశాలను మెరుపర్చాలని, ఆర్థిక కార్యకలాపాలు, ఉపాధిలో సమాన వాటా కల్పించాలని, మైనారిటీల జీవన స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు మతపరమైన అల్లర్ల నివారణ, నియంత్రణకు పటిష్టమైన చర్యలను చేపట్టాలని అధికారులకు ఆమె సూచించారు. ఇతరులతో సమానంగా ఐసీడీఎస్ సేవలు మైనారిటీలకు కూడా లభ్యం అయ్యేలా చూడాలన్నారు. పాఠశాల విద్యను అందుబాటులోకి తేవాలన్నారు. ఉర్దూ భాషను బోధించడానికి ఎక్కువ అవకాశాలను కల్పించాలన్నారు. మదర్సా విద్యను ఆధునీకరించాలన్నారు. మైనారిటీ వర్గాల్లో ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేయాలన్నారు. మౌలానా ఆజాద్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ద్వారా విద్యా మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని ఆదేశించారు. పేదలకు స్వయం ఉపాధి, వేతన ఉపాధి కల్పించాలన్నారు. సాంకేతిక శిక్షణ ద్వారా నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. ఆర్థిక కార్యకలాపాలకు మెరుగైన రుణ సదుపాయం కల్పించాలన్నారు. రాష్ట్ర, కేంద్ర సర్వీసులకు నిర్వహించే రిక్రూట్‌మెంటుల్లో మైనారిటీలు కూడా పెద్ద ఎత్తున పోటీపడే విధంగా ప్రోత్సహిస్తూ శిక్షణ అవకాశలు కల్పించాలని సూచించారు. గ్రామీణ గృహనిర్మాణ పథకంలో సమానమైన వాటా కల్పించాలన్నారు. మైనారిటీ వర్గాల వారు నివసించే మురికివాడల పరిస్థితిని మెరుగుపర్చాలన్నారు. మతపరమైన ఘర్షణలను నివారించాలని, అలాంటి నేరాలపై ప్రాసిక్యూషన్ చేయాలని, మత అల్లర్ల బాధితులకు పునరావాసం కల్పించాలని అధికారులకు ఆమె సూచించారు.

తొలుత రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్ చిత్తూరి శ్రీధర్ మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమం కోసం రాష్ట్రంలో అమలు చేస్తున్న పలు పథకాల ప్రగతిని పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించారు. అదే విధంగా లైన్ డిపార్టుమెంట్లు అమలు పర్చే కార్యక్రమాల వివరాలను సంబంధిత శాఖల అధికారులు ఆమెకు వివరించారు.

రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి కె.హర్షవర్ధన్, వక్ఫ్ సర్వే కమిషనర్ షేక్ షరీన్ బేగమ్, మైనారిటీస్ ఫైనాన్సు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ యాకూబ్ బాషా, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ప్రతినిధి మెహ్మద్ అలీ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మహ్మద్ మస్తాన్, రాష్ట్ర మైనారిటీస్ కమిషన్ సెక్రటరీ నిజాముద్దీన్, రాష్ట్ర నూర్ భాషా, దూదేకుల కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌస్పీర్, రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్సు కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శేఖర్‌తో పాటు లైన్ డిపార్టుమెంట్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## నేడు, రేపు కలెక్టర్ల సమావేశం

- కూటమి ప్రభుత్వ హయాంలో రెండోసారి

అమరావతి, (చైతన్యరథం): రేపటి నుంచి రెండు రోజుల పాటు కలెక్టర్ల సమావేశాలు జరగనున్నాయి. వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగే సమావేశాల్లో గత ఆరు నెలల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్, నూతనంగా తీసుకొచ్చిన పాలసీలు, వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేయనున్నారు. రానున్న నాలుగున్నరేళ్ళలో ఏ లక్ష్యాలతో ముందుకెళ్లాలన్న అంశంపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. 26 జిల్లాల కలెక్టర్లు, 40 శాఖల అధిపతులతో జరిగే ఈ సదస్సులో వారి అభిప్రాయాలను సీఎం తెలుసుకోనున్నారు. అయితే గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం ఒకే ఒకసారి మాత్రమే కలెక్టర్లతో సమావేశం నిర్వహించగా కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ ఆరు నెలల్లోనే రెండవ సారి సమావేశం నిర్వహించడం విశేషం. మొదటి రోజున ఆర్టీజీఎస్, వినతుల పరిష్కారం, గ్రామ-వార్డు సచివాలయాలు, వాట్సాప్ గవర్నెన్స్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్‌పై చర్చిస్తారు. మధ్యాహ్నం నుంచి వ్యవసాయం, పశుసంవర్ధక, హార్టీకల్చర్, పౌర సరఫరాలు, అడవులు, జలవనరులు, పంచాయతీరాజ్, వరేగా, రూరల్ వాటర్ సప్లై, సెర్ప్, పట్టణాభివృద్ధి, సీఆర్డీఏ, శాంతి భద్రతలు వంటి అంశాలపై కాన్ఫరెన్స్‌లో చర్చిస్తారు. రెండో రోజు పరిశ్రమలు, ఐటీ, ఇండస్ట్రీస్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్స్, విద్యుత్, మానవవనరులు, ట్రాన్స్‌పోర్ట్, రోడ్లు-భవనాలు, హౌసింగ్, హెల్త్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమం, రెవిన్యూ, ఎక్సైజ్, మైన్స్, డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ ప్లాన్స్ వంటి వివిధ అంశాలపై అధికారులతో సీఎం చర్చిస్తారు. ఈ సమావేశంలో మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొంటారు.

చైతన్యరథం

# డంపింగ్ యార్డు రహిత రాష్ట్రంగా ఏపీ

- వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు
- జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంటు ప్రారంభం



అమరావతి, (చైతన్యరథం): వచ్చే ఏడాది గాంధీ జయంతి నాటికి వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను డంపింగ్ యార్డ్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కృషి చేస్తున్నామని రాష్ట్ర పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి నారాయణ పేర్కొన్నారు. త్వరలో కాకినాడ, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతరపురం ప్రాంతాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామ వెల్లడించారు. మంగళవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్, చిలకలూరిపేట శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జిందాల్ ఏపీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ఎంవీ చారి, ఇతర అధికారులతో కలిసి చిలకలూరిపేట నియోజక వర్గంలోని యడ్లపాడు మండలం కొండవీడులోని జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను ఆయన సందర్శించా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న వ్యర్థాల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. వచ్చే ఏడాది గాంధీ జయంతి నాటికి డంపింగ్ యార్డులు లేకుండా సమర్థవంతంగా వ్యర్థాలను నిర్వహించడానికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రజల మీద గత ప్రభుత్వం విధించిన చెత్త పన్నుని చట్టపరంగా రద్దు చేశామన్నారు. చెత్తని సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2014-19 సంవత్సరాల మధ్యలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై వివిధ రాష్ట్రాలు, దేశాల్లో అధ్యయనం చేసి, ఉత్తమ విధానాలు ఎంచుకున్నామన్నారు. రాష్ట్రంలోని పది ప్రాంతాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. అందులో భాగంగా గుంటూరు, విశాఖపట్నం జిల్లాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు స్థల సేకరణ జరిపామన్నారు. ప్లాంట్ల నిర్మాణ పనులు వేగంగా జరిగేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ దశలో ప్రభుత్వం మారడం వల్ల ఓ బృహత్తర పథకానికి గ్రహణం పట్టేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం చెత్త మీద పన్నులు విధించి ప్రజలపై భారాలు వేయడంపై చూపిన శ్రద్ధ చెత్త నిర్వహణపై చూపించ లేదన్నారు. చెత్త నిర్వహణకు దోహదం చేసే వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల నిర్మాణంపై దృష్టి సారించక పోవడం వల్ల రాష్ట్రంలో సుమారు 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే గత ప్రభుత్వం పోగు చేసిన లెగసీ వ్యర్థాలను క్లియర్ చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్రంలో ప్రతి రోజూ సుమారు 6, 890 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తయితే అందులో ఉమ్మడి గుంటూరు, విశాఖపట్నం జిల్లాల్లో జిందాల్ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్లాంట్లలో 2,160 టన్నుల వ్యర్థాల(31 శాతం)ను ట్రీట్మెంట్ చేస్తున్నారన్నారు. ప్లాంట్ల పరిధిలోని 50 నుండి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ, నగర పంచాయితీల్లో వ్యర్థాల సమర్థ నిర్వహణకు మార్గం సుగమమైందన్నారు. త్వరలో కాకినాడ, నెల్లూరు, కడప, కర్నూల్, అనంతరపురం ప్రాంతాల్లో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రానున్న మూడేళ్లలో రాష్ట్రంలోని 123 మునిసిపాలిటీల్లో సాలిడ్, లిక్విడ్ వేస్ట్ నిర్వహణ, త్రాగునీరు, రోడ్ల ఏర్పాటుకు ప్రతి పాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమృత్-2, ఏఐఐబీ నిధుల వినియోగంపై నిర్లక్ష్యం వల్ల కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు సక్రమంగా అందలేదన్నారు. త్వరలో వాటిపై దృష్టి పెడతామని వెల్లడించారు. జిందాల్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను చాలా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్లాంట్ వల్ల విజయవాడ, గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి కార్పొరేషన్లు, సత్తెనపల్లి, నరసరావుపేట, చిలకలూరిపేట, బాపట్ల, పొన్నూరు, తెనాలి మున్సిపాలిటీల్లో ఉత్పన్నమవుతున్న వ్యర్థాల డంపింగ్ యార్డుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు.

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ఎంతో ముందు చూపుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మున్సిపల్ మంత్రి నారాయణ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. వందల



టన్నుల వ్యర్థాలను ప్రాసెసింగ్ చేస్తున్నా చుట్టు పక్కల ప్రజలకు ఏవిధమైన సమస్య లేకుండా ప్లాంట్లను నిర్వహిస్తున్నారన్నారు. ప్లాంట్ నిర్వహణ సమర్థతను గుర్తించి కాలుష్య నియంత్రణ మండలి అవార్డులను కూడా జిందాల్‌కి అందించిందన్నారు. ఇటువంటి ప్లాంట్లు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయడం ద్వారా రోజురోజుకూ పెరుగుతున్న వ్యర్థాల నిర్వహణ సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. భవిష్యత్తులో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌లో రోల్ మోడల్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచేలా 2047 విజన్ డాక్యుమెంట్‌లో ముఖ్యమంత్రి పొందుపరిచారని తెలిపారు.

చిలకలూరిపేట శాసనసభ్యుడు పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా వ్యర్థాల నిర్వహణ ద్వారా గంటకు 15 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తూ, రోజుకి 12 వందల టన్నుల వ్యర్థాలను ప్రాసెసింగ్ చేసే జిందాల్ ప్లాంట్ ఏర్పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు తార్కాణమన్నారు. తడి, పొడి వ్యర్థాలను కూడా ప్రాసెస్ చేయడం జిందాల్ ప్లాంట్ ప్రత్యేకత అన్నారు. కాలుష్య నియంత్రణ, ప్రజారోగ్య రక్షణకు ప్లాంట్‌లు దోహదపడుతున్నాయన్నారు. గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ జిందాల్ ప్లాంట్‌కు గుంటూరు నగరపాలక సంస్థ నుండి ప్రతిరోజు సరాసరి 317 టన్నులు వ్యర్థాలను తరలిస్తున్నామన్నారు. దీని వలన నగరం పర్యావరణహితంగా ఉంటోందన్నారు. తొలుత జిందాల్ ప్లాంట్‌లోని టిప్పింగ్ ఫ్లోర్, గ్రాబ్ కంట్రోల్ రూమ్, బాయిలర్స్, ఫ్లూ గ్యాస్ క్లీనింగ్ సిస్టం, డీసీఎస్ కంట్రోల్ రూమ్‌లు, వాటి పనితీరును జిందాల్ ఏపీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ఎంవీ చారి వివరించారు. కార్యక్రమంలో గుంటూరు నగరపాలక సంస్థ సీఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, ఈఈ సుందర్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ వేదికగా వాటర్ స్పోర్ట్స్ నిర్వహించాలి

లైఫ్ సేవింగ్ అసోసియేషన్‌కు - శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు వినతి - ఏపీకి రావాలని క్రీడా ప్రతినిధులకు ఆహ్వానం





విజయవాడ (చైతన్యరథం): ఒడిస్సాలోని పూరి బీచ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ బీచ్ అండ్ ఓషన్ స్పోర్ట్స్ కార్నివాల్ మహోదధి దివాస్-2024 కార్యక్రమానికి శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ముఖ్యఅతిథిగా హాజరై రెస్క్యూ ట్యూబ్ గేమ్‌ను ప్రారం భించారు. తొలుత పలు దేశాల నుంచి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు. అనంతరం పోటీలకు హాజరైన ఏడు దేశాల స్పోర్ట్స్ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఏపీలో క్రీడారంగానికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని, రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా మార్చాలన్నదే ఆయన కోరికని వివరించారు. విశాఖ వేదికగా బీచ్ గేమ్స్, వాటర్ గేమ్స్ నిర్వహించాలని, అలాగే ఏపీలో లైఫ్ సేవింగ్ గార్డ్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలనేది సీఎం చంద్ర బాబు ఆలోచనగా చెప్పారు. అంతర్జాతీయ లైఫ్ సేవింగ్ అసోసియేషన్ ప్రతినిధులు ఒకసారి ఏపీకి వచ్చి విశాఖపట్నంలో వాటర్ స్పోర్ట్స్ నిర్వహించే దిశగా చర్యలు తీసుకో వాలని కోరారు. దీనిపై వారు కూడా సానుకూలంగానే స్పందిస్తూ త్వరలోనే సీఎం చంద్రబాబును కలిసి విశాఖపట్నంలో వాటర్ స్పోర్ట్స్‌కు సంబంధించిన అంశాలపై చర్చిస్తామని హామీ ఇచ్చినట్లు శాప్ చైర్మన్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ కాయకింగ్ అండ్ కెనాయింగ్ అసోసియేషన్ సభ్యులు బలరామ్‌నాయుడు, ప్రదీప్ నాయుడు, అర్జెంటైనా, ఆస్ట్రేలియా, యూఎస్ఏ, శ్రీలంక, న్యూజిలాండ్, మెక్సికో దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా మిర్చి రైతులను ఆదుకోవాలి

- స్పైసెస్ బోర్డులో విభాగం ఏర్పాటు చేయాలి
- కనీస మద్దతు ధర కల్పించి అండగా ఉండాలి
- కేంద్ర మంత్రులకు పెమ్మసాని చంద్రశేఖర్ లేఖ

అమరావతి (చైతన్యరథం): మిర్చి రైతుల కన్నీళ్లను చూసి చలించిన కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని అన్నదాతలకు వెన్ను దన్నుగా నిలిచేందుకు నడుం బిగించారు. స్పైసెస్ బోర్డ్ ఆఫ్ ఇండియాలో మిర్చి విభాగం ఏర్పాటు చేయాలని, కనీస మద్దతు ధర కల్పించాలని సంబంధిత శాఖల కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. గుంటూరు జిల్లాలోని మిర్చి రైతులు తీవ్ర సవాళ్లు ఎదుర్కొంటున్నారని, అధిక భాగం దిగుబడి కోల్డ్ స్టోరేజీల్లో ఉండటంతో మార్కెట్ ధరలు గిట్టుబాటు కావడం లేదని వివరించారు. పెరుగుతున్న పెట్టుబడులు, చీడపీడల బెడద, మార్కెటింగ్ మౌలిక సదు పాయాలు లేకపోవడంతో మిర్చి రైతుల జీవనోపాధి అగమ్య గోచరంగా మారిందని పేర్కొన్నారు. మిర్చి డివిజన్ ఏర్పాటు చేయ డం ద్వారా ఈ సమస్యలకు పరిష్కారం చూపగలుగుతామని అభిప్రాయప డ్డారు. గుంటూరులో ఆసియాలోని అతిపెద్ద మిర్చి మార్కెట్ ఉందని, ఇది పరిశోధనలు ప్రోత్సహించడానికి కేంద్రంగా మారుతుందని వివరించారు. మిర్చి బోర్డు ఏర్పాటు ద్వారా చీడపీడల నివారణ, ఎగుమతి సౌకర్యాలు, ఆధునిక ప్రాసెసింగ్ వంటి కీలక రంగాలపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఉందన్నారు. గుంటూరు సన్నం, తేజ వంటి అధిక విలువ కలిగిన వంగడాలను ప్రోత్సహించడానికి అంతర్జాతీయ నాణ్యతా ప్రమా ణాలు కలిగిన దిగుబడులు సాధించేందుకు దోహదం చేస్తుందని వివరించారు. భారతదేశ మిర్చి రంగం ఆర్థిక వ్యవస్థకు కీలకమని, సుగంధ ద్రవ్యాల ఎగుమతుల్లో మిర్చి వాటా 34 శాతం, 2023-24 సంవత్సరంలో రికార్డు స్థాయిలో 1.5బిలియన్ డాలర్లకు ఇది చేరుకుందని పేర్కొన్నారు. ప్రపంచ మిర్చి ఉత్పత్తిలో భారతదేశం 40 శాతం వాటా కలిగి ఉందని, పది లక్షల మంది రైతులు మిర్చి పంటల సాగు చేస్తున్నారని వివరించారు. 20 లక్షల మంది వ్యవసాయ కార్మికులు జీవనోపాధి కలిగి ఉన్నారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. మిర్చి ఎకరా సాగు సగటు వ్యయం 2.50 లక్షలకు చేరిందని, 2022-23 ఆర్థిక సంవత్సరం నుంచి మిర్చి ధరలు 50 శాతం పడిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. వెం టనే కనీస మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని విన్నవించారు.

## 42 రోజుల్లో 80.37 లక్షల బుకింగ్స్

- 62.30 లక్షల గ్యాస్ సిలిండర్ల డెలివరీ
- లబ్ధిదారుల ఖాతాల్లో రూ.463.81 కోట్లు జమ
- దీపం 2 పథకంతో ప్రతి ఇంటా కాంతులు

అమరావతి (చైతన్యరథం): ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతు లమీదుగా దీపం 2 పథకానికి శ్రీకారం చుట్టారు. కేవలం 42 రోజుల్లోనే 59.84 లక్షల మంది 80.37 లక్షల సిలిండర్లు బుక్ చేసుకోగా 58.30 లక్షల మందికి 62.30 లక్షల సిలిండర్లు డెలివరీ జరిగింది. రూ.463. 81 కోట్లు లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారు. దీపం-2 పథకం రాష్ట్రంలో ఉన్న ఒక కోటి 55 లక్షల మంది గ్యాస్ కార్డుదారులకు అర్హత ఉండే విధంగా ఈ పథకం రూపొందించారు. పథకానికి రూ.2,684 కోట్లు బడ్జెట్‌లో కేటాయించిన ప్రభుత్వం మొదటి విడతకు అయ్యే ఖర్చు రూ.894 కోట్ల మొత్తాన్ని పెట్రోలియం సంస్థలకు అందజేసింది. ఉచిత సిలిండర్ కావాల్సిన వారు బుక్ చేసుకుని ముందుగా డబ్బు చెల్లిస్తే పట్టణ ప్రాంతాల్లో బుక్ చేసిన 24 గంటల లోపు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల లోపు గ్యాస్ డెలివరీ ఇస్తారు. ఆ తర్వాత సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లోపు లబ్ధిదారుల ఖాతాల్లో తిరిగి డబ్బు జమ చేస్తారు. ఒక సంవత్సరంలో మూడు గ్యాస్ సిలిండర్లు ఇలా ఉచితంగా పంపిణీ చేస్తారు. అయితే వీటిని ఒకేసారి కాకుండా నాలుగు నెలలకు ఒకసారి ఒక్కొక్కటి బుక్ చేసుకుని పొందే అవకాశం కల్పించాలి. ప్రతి ఏడాది ఏప్రిల్-జూలై, ఆగస్టు-నవంబర్, డిసెంబర్-మార్చి మధ్య మూడో సిలెండర్ బుక్ చేసుకోవచ్చు.

# మహిళా దినోత్సవానికి విజయనగరం విచ్చేయండి

## ◆రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించిన విజయనగరం ఎంపీ కలిశెట్టి

న్యూఢిల్లీ (చైతన్యరథం): మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయనగరం పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాలలో గల వెనుకబడిన వర్గాలైన ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలతో ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టామని, ఈ కార్యక్రమానికి హాజరుకావాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు మంగళవారం కుటుంబ సమేతంగా కలిశారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాల మహిళలందరికీ స్ఫూర్తిని కలిగించే విధంగా, వారు వారి జీవితంలో ఉన్నత స్థానాలకు వెళ్ళే విధంగా వారిని మోటివేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించాలని అనుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ ఈ కార్యక్రమానికి విచ్చేసి మహిళలకు స్ఫూర్తి నింపాలని కలిశెట్టి అప్పలనాయుడు కోరగా తప్పకుండా వస్తానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికులు నేసిన చీరను రాష్ట్రపతికి అప్పలనాయుడు సతీమణి అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా చేనేత రంగ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, నారా లోకేష్ కూడా మంగళగిరి చేనేత కార్మికులు తయారు చేసిన చీరను దేశవ్యాప్తంగా ప్రమోట్ చేయడానికి వెబ్ సైట్‌ను కూడా రూపొందించిన విషయాన్ని తెలియజేశారు. అదేవిధంగా



పూసపాటి కుటుంబం ప్రజా సేవ కోసం చేసిన త్యాగాల గురించి రాష్ట్రపతికి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ... తప్పకుండా విజయనగరం వస్తానని, అశోక్ గజపతిరాజు బంగ్లాను కూడా సందర్శిస్తానని తెలియజేశారు.

# పలాస నియోజకవర్గ రైల్వే సమస్యలు పరిష్కరించాలి

## ◆రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజ్ఞప్తి



పలాస (చైతన్యరథం): పలాస నియోజకవర్గంలో రైల్వే సమస్యలు పరిష్కరించాలని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు. కాశీబుగ్గ ఎల్సీ గేటు వద్ద నిలిచిపోయిన రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని, నియోజవర్గంలో పెండింగ్ లో ఉన్న రైల్వే పనులు గురించి ముఖ్యంగా వాణిజ్య కేంద్రమైన పూండి రైల్వే స్టేషన్ లో విశాఖ ఎక్స్ప్రెస్, ప్రశాంతి ఎక్స్ప్రెస్ పూరి తిరుపతి రైలును హాల్ట్ కల్పించాలని కోరారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, వెయిటింగ్ హాల్, రిజర్వేషన్ కౌంటర్ మరియు అండర్ గ్రౌండ్ బ్రిడ్జికి రూఫ్ టాప్ పనులు చేపట్టవలసిందిగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు , టీడీపీ సమన్వయకర్త వెంకన్న చౌదరి, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు , వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణతో కలసి పలాస ఎమ్మెల్యే మంగళవారం రైల్వే మంత్రిని కలిసి నియోజవర్గంలోని ప్రధాన సమస్యలు వివరించారు. దీనిపై రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. కేంద్రమంత్రిని కలసిన వారిలో సమన్వయకర్త వెంకన్న చౌదరి , రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ, దున్న షణ్ముఖరావు, చింత నారాయణ, అమలపాడు మాజీ సర్పంచ్ దున్న షణ్ముఖరావు తదితరులు ఉన్నారు.

# పార్వతీపురం మన్యం జిల్లాను అభివృద్ధి చేస్తాం

## ◆మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టీకరణ

పార్వతీపురం (చైతన్యరథం): వెనుకబడిన పార్వతీపురం మన్యం జిల్లాను స్థానిక నాయకత్వంతో సమష్టిగా అభివృద్ధి వైపు నడిపిస్తామని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొని చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.

పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర నేతృత్వంలో ముందుగా నర్సిపురం గ్రామంలో జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెనాయుడు, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యరాణి, ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మధ్యాహ్నం పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అధ్యక్షతన శాసనసభ్యులు క్యాంపు కార్యాలయం వద్ద కూటమి నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెనాయుడు మాట్లాడుతూ రానున్న నీటి సంఘం ఎన్నికల్లో కూటమి హవా చూపించాలని క్యాడర్‌కు పిలుపునిచ్చారు. అనంతరం పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ ఈ ప్రాంతంలో హార్టికల్చర్, వ్యవసాయ రంగ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరాపు అచ్చెనాయుడు కృషి చేయాలని సభ ముఖంగా కోరారు. గతంలో దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడు చేసిన అభివృద్ధి పనులకు ఇప్పటికి ఈ ప్రాంతం ప్రజలు గుర్తు చేసుకుంటారని అదే వారసత్వంగా వచ్చిన మంత్రి కూడా ఈ ప్రాంతంలో చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. జిల్లాకు కావలసిన అన్ని వనరులను ఏర్పాటు చేస్తామని మంత్రి ఇచ్చిన మాటకు హర్షం వ్యక్తం చేశారు.





# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కురుపాం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, కొమరాడ మండలంలో పలు కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా మండలంలో గల ఉలిపిరి గ్రామం నుండి అల్లువాడ గ్రామం వరకు గల 1.40 కిలోమీటర్ల రహదారి 1 కోటి 40 లక్షలు నిధులతో మంజూరైన బీటీ రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉలిపిరి, చోళ్ళపదం గ్రామ సచివాలయ నూతన భవనాలను కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. చోళ్ళపదంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు (2024-2025) లో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లోని భూ సమస్యల పరిష్కారానికి గతంలో రైతులు తమ పనులు మానుకొని ఆఫీసులు చుట్టూ తిరిగి అనేక ఇబ్బందులు పడేవారిని నేడు కూటమి ప్రభుత్వం అది గుర్తించి రైతుల వద్దకే అధికారులు ప్రజాప్రతినిధులను పంపించి భూ సమస్యలు పరిష్కరించేలా రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసిందని అన్నారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను అక్కడ ఉన్న రెవిన్యూ అధికారులతో చర్చించి, సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ పాత్రుడు, నాయకులు గుల్లిపల్లి సుదర్శన్ రావు, వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్, నంగిరెడ్డి మధుసూదన్ రావు, పొట్నూరు వెంకట నాయుడు, నందివాడ కృష్ణ బాబు, దేవకోటి వెంకట నాయుడు, బిడ్డిక తమ్మయ్య, అధికారి సంతోష్, రాఘవ, బత్తిలి శీను, జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, శ్రీకర్, స్థానిక సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపీడీవో, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు ఎత్తున పాల్గొన్నారు.





# ఆనందపురం మండలంలో రోడ్డు పనులకు ఎమ్మెల్యే గంటా శంకుస్థాపన

భీమిలి (చైతన్యరథం): ఆనందపురం మండలంలో నాలుగు గ్రామాల ప్రజలకు కలగా మిగిలిపోయిన బి.ఎన్.రోడ్డు నుంచి జి.కె. రోడ్డుకు జనసేన భీమిలి ఇన్‌చార్జ్ పంచకర్ల సందీప్‌తో కలిసి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం గంటా మాట్లాడుతూ, రూ.1.6 కోట్లతో ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నామని తెలిపారు. జి.ఎస్.అగ్రహారం నుంచి రాజుగారి మామిడి తోటకు రూ.30 లక్షలతో, రాజుగారి మామిడితోట నుంచి రామవరం వరకు రూ.30 లక్షలతో మరో రెండు రోడ్లకు కూడా శంకుస్థాపన చేశామన్నారు. రామవరంలో రూ.87 లక్షలతో నిర్మించిన బి.ఎస్.ఎన్.ఎల్. సెల్ టవర్‌ను ప్రారంభించామన్నారు. సెల్ నెట్ వర్క్ లేక ఇంతకాలం ఇబ్బందులు పడుతున్న రామవరం సహా చుట్టుపక్కల ప్రజలకు ఇకనుంచి పూర్తి స్థాయి సెల్ నెట్ వర్క్ లభిస్తుందని ఎమ్మెల్యే గంటా తెలిపారు.

### కేంద్ర పథకాలను అందుబాటులోకి తెచ్చి

# సాంప్రదాయ మత్స్యకారులకు చేయూతనివ్వాలి

### నెల్లూరు జిల్లాలో పరిస్థితులు వివరించి సాయం కోరిన ఎంపీ వేమిరెడ్డి - సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి రాజవ్‌రంజన్ సింగ్

- పైడేరుకు ఇరువైపులా డ్రెడ్జింగ్, రివిట్‌మెంట్ పనులు చేపట్టండి
- పొన్నపూడి పాతూరు గ్రామంలో ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేస్తే 6 వేల మందికి మేలు
- మత్స్యకారులకు డీవ్‌సీ బోట్ల కొనుగోలుకు సహకరించాలని వినతి
- సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి, వినతులపై సత్వర చర్యలు తీసుకుంటామని వెల్లడి



నెల్లూరు (చైతన్యరథం): జిల్లాలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్ర పంచాయితీరాజ్ శాఖ, మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌తో చర్చలు జరిపారు. నెల్లూరు జిల్లాలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. మంగళవారం కేంద్రమంత్రిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన కింద, మత్స్యకారుల ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు లోతైన సముద్రపు చేపల వేట నౌకల కొనుగోలుకు మద్దతు కోసం పథకం ప్రవేశపెట్టారని చెప్పారు. అయితే నెల్లూరు జిల్లాలో సాంప్రదాయ మత్స్యకారులకు గణనీయమైన ప్రాముఖ్యం ఉన్న నేపథ్యంలో పథకం కింద ప్రస్తుతం ఉన్న నిబంధనలు సవాలుగా మారాయన్నారు. ప్రత్యేకంగా యూనిట్ ధర, సబ్సిడీ, మెరుగైన ఉత్పాదకత, ఆదాయం కోసం తమ నౌకలను అప్‌గ్రేడ్ చేయాల్సి ఉందన్నారు. సాంప్రదాయ మత్స్యకారులు ఇంత ఆర్థిక భారాన్ని మోసే స్థితిలో లేరని చెప్పారు. బోగోలు మండలం జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్‌ను ప్రారంభించిన నేపథ్యంలో పెద్ద ఓడలకు బదులుగా సులభమైన నిర్వహణ, తక్కువ ఖర్చుతో కూడిన మధ్య తరహా బోట్లను అందించాలని కోరారు. అలాగే మత్స్యకారులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి ప్రస్తుతం ఇస్తున్న 40% సబ్సిడీ సరిపోదని వివరించారు. గతంలో బ్లూ రివల్యూషన్ లేదా ఫిషరీస్ డెవలప్‌మెంట్ స్కీమ్స్ (FDS) కింద సబ్సిడీ 60% నుండి 75% వరకు ఉండేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సబ్సిడీ భాగాన్ని 40% నుండి 60% వరకు పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అలాగే డీప్‌సీ బోట్ల యూనిట్ ధరను రూ.120.00 లక్షల నుండి రూ.60.00 లక్షలకు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు.

**పొన్నపూడి పాతూరు గ్రామంలో**

ఫిషింగ్ జెట్టీ మంజూరుకు ప్రతిపాదన విడవలూరు మండలం పొన్నపూడి పాతూరు గ్రామం వద్ద ఫిషింగ్ జెట్టీ ఏర్పాటు చేయాలని ఎంపీ వేమిరెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లేందుకు ఉపయోగపడే పైడేరు వాగు సముద్ర ముఖద్వారం వద్ద పూడిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. దీంతో విడవలూరు మండలం రామచంద్రాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ఏడు గ్రామాల ప్రజల జీవనోపాధి లేక అవస్థలు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో పొన్నపూడి పాతూరు గ్రామం వద్ద మత్స్యకార జెట్టీని నిర్మించి మండలంలో నడుస్తున్న 370 బోట్లకు బెర్తింగ్ సౌకర్యం కల్పించాల్సి ఉందన్నారు. ఈ జెట్టీ ఏర్పడితే తుపానుల సమయంలో పడవలను రక్షించడమే కాకుండా చేపల ల్యాండింగ్‌లను అన్‌లోడ్ చేయడానికి సురక్షితమైన ప్రాంతంగా మారుతుందన్నారు. ప్రాజెక్ట్ పైడేరు పరివాహకంగా ఉన్న 12 గ్రామాల్లో నివసిస్తున్న 1750 కుటుంబాలకు చెందిన సుమారు 6000 మంది మత్స్యకారులకు నేరుగా ప్రయోజనం చేకూరుతుందన్నారు. జెట్టీ ఏర్పాటుకు సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**- రెవెన్యూ సదస్సులో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



సంబేపల్లి,(చైతన్యరథం) : రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సంబేపల్లి మండలంపీఎన్ కాలనీలో జరిగే రెవిన్యూ సదస్సులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మండిపలి మాట్లాడుతూ గతంలో ప్రజలు భూ సమస్యలతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇప్పుడు గ్రామస్థాయిలో భూ వివాదాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు శ్రీకారం చుట్టిందన్నారు. 45 రోజుల పాటు జరిగే రెవెన్యూ సదస్సులకు ప్రజలు అర్జీ రూపంలో తమ సమస్యలు తెలియజేసి పరిష్కరించుకోవచ్చునన్నారు. ఇకనుంచి భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదు ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి సమస్య ను పరిష్కరించాలన్నదే మీ భూమి మీ హక్కు రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశ మన్నారు. ఇందులో ముఖ్యంగా

ఫ్రీ హోల్డ్, మ్యుటేషన్, ఇతర రెవెన్యూ సంబంధిత అంశాలపై వినతులు స్వీకరించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుంద న్నారు. బాధితులు తమ సమస్యలు అర్జీ రూపంలో తెలియజేసి రసీదు పొందాలన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. జిల్లాలోని రెవెన్యూ అధికారులు అందరూ సమన్వయంగా భూ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. అధికారులు రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఇందులో ఏ ఒక్క అర్జీని కూడా మిస్ చేయకూడదన్నారు.

# సీఎం ఆదేశాలతో వేగంగా గుంతల పూడ్చివేత

***ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించిన కోటంరెడ్డి***

నెల్లూరు రూరల్ , (చైతన్యరథం) : నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్లలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్లు దెబ్బదనడం వల్ల ఏర్పడ్డ గుంతలను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పూడ్చే పనులు శరగంగా జరుగుతున్నాయి. దాదాపు 26 డివిజన్లలో సీసీ రోడ్లు మరియు బిటీ రోడ్లు లలో 500 పైగా గుంతలను గుర్తించామన్నారు. ప్యాచ్ వర్క్ పనులు కోటి 15 లక్షల రూపాయలతో పనులను గత వారం నుండి జరుగుతున్నాయయని టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26 డివిజన్లలో రోడ్ ప్యాచ్ వర్క్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ పనులను స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జీలు, నాయకులు, అధికారులతో సమన్వయం చేసుకొని నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తిచేయవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వచ్చే పది రోజుల్లో రోడ్లు ప్యాచ్ వర్క్ పనులన్నీ కూడా పూర్తి చేస్తామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు.






# అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

**- రెవెన్యూ సదస్సులో గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం**

గూడూరు, (చైతన్యరథం) : ఎన్నో ఏళ్ల తరబడి వివాదంలో ఉన్న ప్రభుత్వ భూములను పరిష్కరించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ మంత్రి లోకేష్ ఆలోచనతోనే రెవెన్యూ సదస్సులు గ్రామస్థాయిలో నిర్వహించి భూ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టేందుకు అధికారులు సైతం గ్రామాల్లో పర్యటించి ప్రయత్నం చేస్తున్నారని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ అన్నారు. ఎన్నో ఏళ్ల తరబడి ఉన్న భూ సమస్యలకు తెరదించే విధంగా చిల్లకూరు గ్రామానికి గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, పెంచలకోన ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ తానంకి నానాజీ కలిసి ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామాల్లో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు 1975, 1977 కాలంలో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ సీలింగ్ చట్టాన్ని తీసుకొచ్చి పేద రైతులకు రెండు ఎకరాలు, మూడు ఎకరాల భూములను వారికి పంచిపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలబడ్డారన్నారు.

# మీ వాగుడు వికారం పుట్టిస్తోంది

- మీకు వయసుతోపాటు కొవ్వు కూడా పెరిగింది
- ఏటూ విజయసాయి సార్థకనామం
- ఎంపీ విజయసాయి రెడ్డిపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఫైర్



సర్వేపల్లి, (చైతన్యరథం) : వైసీపీ ఎంపీ విజయ సాయిరెడ్డి వయస్సుతో పాటు వంట్లో కొవ్వు పెంచుకుని నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి విరుచుకుపడ్డారు. అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో సోమిరెడ్డి మాట్లాడారు.

ఏపీలో ఏ2 గ్యాంగ్ అటు ఓడరేవులు, ఇటు రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులు, భూకబ్జాలతో చెలరేగిపోయిందన్నారు. అక్రమాలు, అరాచకాలతో ఏ2 నుంచి 1గా మారుతున్న విజయసాయికి వయస్సుతో పాటు వంట్లో ఫాట్ కూడా ఎక్కువైపోతోందన్నారు. సీఎం చంద్రబాబు గురించి ఆయన చేస్తున్న వ్యాఖ్యలతో జైలుకు పంపాల్సిందేనన్నారు. ఒక సారి తిరుమల వెంకటేశ్వర స్వామి పింక్ డైమండ్ చంద్రబాబు నాయుడి ఇంటి దొడ్లో, పెరట్లో ఉందని మాట్లాడాడు. అ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చింది..పింక్ డైమండ్ అనేది టీటీడీకి లేదని ఈఓ స్పష్టం చేశారు..అప్పుడు ఎవర్ని బొక్కలో వేయాలో విజయ సాయి చెప్పాలన్నారు. ఓ వైపు అరబిందో ఫౌండేషన్ పేరుతో దోపిడీ, మరోవైపు విశాఖలో భూకబ్జాలు చేసి కేసు ఏదయినా ఏటూ నేనే అని విజయ సాయి కుర్చీపై కాకుండా జైలు చువ్వలపై కర్చీఫ్ వేసేస్తున్నాడని ఎద్దేవా చేశారు. కాకినాడ ఓడరేవు ద్వారా రేషన్ బియ్యం అక్రమ ఎగుమతుల్లోనూ ఏ2 హ్యాండే కనిపిస్తోందన్నారు. ప్రతి అక్రమ వ్యవహారంలోనూ ఆయన పాత్రే ఉంటోందన్నారు. ఏ2కి సంపాదించింది సరిపోవడం లేదన్నారు. జగన్ రెడ్డితో కలిసి 16 నెలలు జైల్లో ఉండి దోపిడీలో మరింత అనుభవం సంపాదించాడన్నారు. ఒక్క పింక్ డైమండ్ కేసులోనే ఏ2ని బొక్కలో వేయవచ్చు. అన్నారు. విజయసాయి రెడ్డి అడ్డగోలు వాగుడు జీర్ణించుకోలేక పోతున్నామన్నారు. టీజీపీ ఇటువంటి వారిని ఎట్టి పరిస్థితుల్లో సహించకూడదన్నారు.విజయసాయి రెడ్డి బతుకంతా అవినీతి, దోపిడీ, అరాచకమేనన్నారు.

అటువంట అధముడు ఓ ముఖ్యమంత్రిని మర్యాదలేకుండా క్రూరంగా మాట్లాడుతుంటే ఎందుకు సహించాలన్నారు. విజయసాయిరెడ్డి స్వగ్రామం తమ సర్వేపల్లి నియోజకవర్గంలోని తాళ్లపూడ అయినప్పటికీ ఆయన ఎవరికీ తెలియదన్నారు. ఒక్క ఏ2గా మాత్రమే తెలుసన్నారు. విజయసాయి రెడ్డి రాజకీయ పరిచయమే ఏ2గా జరిగిందని గుర్తు చేశారు. అటువంటి చరిత్ర కలిగిన ఏ2ని పోలీసులు ఉపేక్షించాల్సిన అవసరం లేదన్నారు.

చట్టప్రకారం అతనిపై చర్యలు తీసుకోవాలని టీజీపీని కోరారు. సోషల్ మీడియాలో చెలరేగిపోతున్న వారిపై పోలీసులు ఇప్పటికే చర్యలకు ఉపక్రమించారు..మరి ఏ2కి మినహాయింపు ఎందుకివ్వాలన్నారు.

